

బంజారాహిల్స్ రోడ్డునంబర్.14లో రోడ్డుపై నిలిచిన వరదనీరు



కృష్ణానగర్ రోడ్డుపై వరదనీరు



మాదాపూర్ రహదారిపై వరదనీరు

అతలాకుతలం

- విరిగిపడ్డ చెట్లు
- విద్యుత్ సరఫరాకు అంతరాయం
- చెరువులు, నాలాలను పరిశీలించిన అధికారులు

ఆగని వాన.. వరద ప్రభావిత ప్రాంతాల్లో భారీగా నిలిచిన వరదనీరు

బంజారాహిల్స్, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): ఎడతెరిపి లేని వర్షం జనజీవనాన్ని అతలాకుతలం చేసింది. రోడ్లపై భారీగా వరద నీరు నిలిచింది. నాలాలు నిండుకుండలా మారాయి. పలుచోట్ల నాలాలు పొంగి లోతట్టు ప్రాంతాలను ముంచెత్తాయి. బంజారాహిల్స్ భాగ్యనగర్ స్టూడియో సమీపంలో ఓ వైపు రోడ్డుపై వరదనీరు నిలవడంతో వాహనాల రాకపోకలు ఒక వైపు నుంచే సాగాయి. ఇదే దారిలో ఓ చెట్టు నేలకొరగడంతో డీఆర్ఎఫ్ సిబ్బంది తొలగించారు. కేబీఆర్ పార్కు వద్ద జీహెచ్ఎంసీ పార్కులో నీరు నిలవడంతో వాటిని ప్రధాన రోడ్డు వైపు వెళ్లేలా చేశారు. సాగర్ సొసైటీ, ఫిలింనగర్‌లో చెట్లు నేలకొరిగాయి. ఎల్లారెడ్డిగూడ నవోదయకాలనీ సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్‌పై జంపర్ పోవడంతో సుమారు మూడు గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. స్థానికులు ఫోన్ చేసి ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించగా సిబ్బంది, అధికారులు అందుబాటులోకి రాలేదు.



కొత్తచెరువు వద్ద వరద ఉధృతిని పర్యవేక్షిస్తున్న జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి

పర్యటించిన జీహెచ్ఎంసీ అధికారులు

వరదను అంచనా వేసేందుకు జీహెచ్ఎంసీ అధికారులు రంగంలోకి దిగారు. ఫిలింనగర్ కొత్త చెరువుతో పాటు స్థానిక నాలాలను ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్‌కుమార్, అధికారుల బృందం పరిశీలించారు. వరద నీటిపై ఆరా తీశారు. లోతట్టు ప్రాంతాలు మునిగే ప్రమాదం ఉంటే అక్కడి ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జెడ్సీ సూచించారు.

మాదాపూర్‌లో..

మాదాపూర్, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని పలు రహదారులు జలమయమయ్యాయి. అమర్ కో-ఆపరేటివ్ సొసైటీ, సున్నం చెరువు ప్రాంతాల్లో వర్షంనీరు భారీగా చేరింది. దీంతో ట్రాఫిక్ గంటల తరబడి స్తంభించింది.

నేలకొరిగిన భారీ వృక్షాలు

పంజాగుట్ట, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): పంజాగుట్ట, ఖైరతాబాద్, ఎర్రమంజిల్, లక్డీకాపూల్, యూసుఫ్‌గూడ, ఎల్లారెడ్డిగూడ, వెంగళరావునగర్, మధురానగర్, శ్రీనివాసనగర్‌వెస్ట్, సోమాజిగూడ, ఎర్రమంజిల్, బీఎస్‌మక్తా, ఎంఎస్‌మక్తా, రాజ్‌నగర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. ఖైరతాబాద్, మధురానగర్ ప్రాంతాల్లో భారీ వృక్షాలు నేలకొరగడంతో విద్యుత్ స్తంభాలు విరిగి విద్యుత్ తీగలు తెగాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచింది.

ఖైరతాబాద్‌లో..

ఖైరతాబాద్ న్యూ సీబీఐ క్వార్టర్స్ వీధిలో మాజీ మంత్రి దానం నాగేందర్ ఇంటి సమీపంలో నడుస్తున్న కారుపై భారీ వృక్షం నేలకూలింది. వాసవి ఆస్పత్రి ఎదురుగా భారీ వృక్షం ఆటోపై పడింది. దీంతో ఆటో స్వల్పంగా ధ్వంసమైంది. పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది.

మధురానగర్‌కాలనీలో..

మధురానగర్‌కాలనీ బీ-బ్లాక్‌లో భారీ వృక్షం కూకటి వేళ్లతో సహా విద్యుత్‌తీగలపై ఒరగడంతో మూడు సిమెంట్ విద్యుత్ స్తంభాలు విరగ్గా, రెండు ఇనుప స్తంభాలు వంగాయి. విద్యుత్ తీగలు చెట్టుకొమ్మ కింద ఇరుక్కుని నేలకు తాకాయి. దీంతో విద్యుత్ సరఫరా నిలిచింది. మధురానగర్ సంక్షేమ సమితి, జీహెచ్ఎంసీ అత్యవసర విభాగం సిబ్బంది అక్కడికి చేరుకుని చెట్టుకొమ్మలు తొలగించే పనులు చేపట్టారు. విద్యుత్ ఏఈ తిరుపతిరావు, సిబ్బంది అక్కడికి చేరుకుని విరిగిన, వంగిన విద్యుత్ స్తంభాలను పరిశీలించారు.

చెట్టుకొమ్మల తొలగింపు..

వెంగళరావునగర్‌కాలనీ బ్రహ్మం టాలెంట్ స్కూల్ ఎదురుగా ఈదురుగాలులకు చెట్టుకొమ్మలు విరిగాయి. విద్యుత్ తీగలు తెగిపోయాయి. దీంతో విద్యుత్ సరఫరా నిలిచింది. స్థానికుల ఫిర్యాదు మేరకు జీహెచ్ఎంసీ అత్యవసర విభాగం సిబ్బంది చెట్టుకొమ్మలను తొలగించారు.

వెంగళరావుపార్కు వద్ద..

బంజారాహిల్స్ జలగం వెంగళరావుపార్కు వద్ద భారీ వృక్షం నేలకూలింది. స్థానికుల సహాయంతో ట్రాఫిక్ సిబ్బంది దానిని పక్కకు తొలగించి వాహనాలను క్రమబద్ధీకరించారు.

ఎర్రగడ్డ డివిజన్‌లో..

ఎర్రగడ్డ, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డ డివిజన్ కళ్యాణ్ నగర్ వెంచర్ త్రీ పార్క్ రోడ్డులో భారీ చెట్టు రోడ్డుకు అడ్డంగా పడింది. వాహనదారులు ఇతర రోడ్లను వెతుక్కోవాల్సి వచ్చింది. ఈఎస్ఐ ప్రధాన రహదారిలో రోడ్డుపై వర్షంనీరు నిలిచిపోవడంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. లక్ష్మీకాంప్లెక్స్ పక్కన ఉన్న నాలా ఉధృతంగా పొంగుతోంది. వర్షం వచ్చినప్పుడల్లా ఇబ్బందులు పడుతున్నామని, నాలా మరమ్మతు పనులను చేపట్టాలని ఎన్నిసార్లు అధికారులకు, నాయకులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని కాంప్లెక్స్ వాసులు ఆరోపిస్తున్నారు. ఎర్రగడ్డ జాతీయ రహదారిలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.



నేలవాలిన విద్యుత్ తీగలు



మధురానగర్‌లో విరిగిన విద్యుత్ స్తంభం



విరిగిన సిమెంట్ విద్యుత్ స్తంభం



ఖైరతాబాద్ వాసవి ఆస్పత్రి వద్ద రహదారిపై కూలిన భారీ వృక్షం



మధురానగర్ బీ-బ్లాక్‌లో రహదారికి అడ్డుగా నేలకూలిన భారీ వృక్షం



ఫిలింనగర్‌లో నేలకూలిన చెట్టు



చెట్టుకొమ్మలను కొట్టేస్తున్న మధురానగర్ సంక్షేమ సమితి సిబ్బంది



జలగం వెంగళరావుపార్కు వద్ద కూలిన భారీ వృక్షాన్ని స్థానికుల సహాయంతో తొలగిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది



లక్ష్మీ కాంప్లెక్స్ పక్కన పొంగుతున్న నాలా



మహాత్మాగాంధీనగర్‌లో వర్షానికి దెబ్బతిన్న ఇల్లు



విరిగిపడిన చెట్టుకొమ్మల తొలగింపు పనులను పరిశీలిస్తున్న యూసుఫ్‌గూడ సర్కిల్-19 డీఎంసీ జకీరా సుల్తానా

యూసుఫ్‌గూడలో..

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 1(ఆంధ్రజ్యోతి): యూసుఫ్‌గూడ డివిజన్ కృష్ణానగర్, లక్ష్మీనర్సింహనగర్ వీధుల్లో వరదనీరు రోడ్లపై పారింది. రాకపోకలకు అంతరాయం కలిగింది. ఆనంద్‌నగర్ కాలనీలో విరిగిన చెట్టు కొమ్మను సర్కిల్-19 డీఎంసీ జకీరా సుల్తానా పరిశీలించారు. వరదనీరు చేరిన ప్రాంతాల్లో రెహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పర్యటించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



జూబ్లీహిల్స్ ప్రశాసన్‌నగర్‌లో కూలిన చెట్లు

శివబాగ్‌కాలనీలో తెగిన విద్యుత్ తీగ

అమీర్‌పేట, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): అమీర్‌పేటలోని శివబాగ్ కాలనీ భాస్కర్ ఆస్పత్రి ఎదుట చెట్టుకొమ్మ విరిగి విద్యుత్ తీగలపై పడింది. ఓ తీగ తెగి నేలపై పడింది. గమనించిన స్థానికులు రాకపోకలను నిలిపేశారు. వెంటనే జీహెచ్ఎంసీ, విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అప్రమత్తమైన విద్యుత్ సిబ్బంది సరఫరాను నిలిపేశారు. డీకే రోడ్డు అతిథి హోటల్ సమీపంలో రోడ్డు పక్కన ఉన్న భారీ హోర్డింగ్ కూలింది.



బ్రాహ్మణవాడీలో పర్యటిస్తున్న డా. కోట నీలిమ

బ్రాహ్మణవాడీలో పర్యటించిన కాంగ్రెస్ నేతలు

బేగంపేట, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): బేగంపేట డివిజన్‌లోని లోతట్టు ప్రాంతాల్లోకి వరదనీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్రాహ్మణవాడీ, వడ్డెర బస్తీల్లో వరదనీరు చేరిన ఇళ్లను సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డా. కోట నీలిమ పరిశీలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేత మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

గాలి కాలుష్యంతో శ్వాస వ్యాధుల విజృంభణ

- వైద్య నిపుణుడు వీరపనేని విష్ణున్‌రావు

హిమాయత్‌నగర్, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): ఓ వైపు గాలి కాలుష్యం, మరోవైపు రసాయనాలతో ఉత్పత్తి చేసిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఉబ్బసం, శ్వాసకోశవ్యాధులు విజృంభిస్తున్నాయని, పర్యావరణాన్ని పరిరక్షించుకోకపోతే మానవ మనుగడే ప్రమాదంలో పడుతుందని ప్రముఖ వైద్య నిపుణుడు, శ్వాస ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ వీరపనేని విష్ణున్‌రావు పేర్కొన్నారు. శ్వాస సంబంధమైన వ్యాధులపై ఆయన కొన్ని దశాబ్దాలుగా పరిశోధనలు చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, ఊపిరితిత్తులు, సైనస్, ఉబ్బసం వ్యాధులపై కూడా పరిశోధన సంస్థలు ఇచ్చే నివేదికలను కూడా అధ్యయనం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు కొన్ని సూచనలు చేశారు. నగరంలో నివసించే వారికి వాహన, పరిశ్రమల వల్ల వెలువడే కాలుష్యం గాలి ద్వారా ఊపిరితిత్తులకు ప్రవేశిస్తుందన్నారు. వర్షం నీటి తడివల్ల నేల, చెట్లు, భవనాలు, చెత్తాచెదారం ఒకవిధమైన బ్యాక్టీరియాను కలిగి ఉంటాయని, గాలి కలుషితం ఎక్కువగా ఉంటుందని అన్నారు. హోటళ్లు, ఆరుబయట రోడ్ల పక్కన విక్రయించే ఆహార పదార్థాలు సాధారణంగానే తినకూడదని, వర్షాకాలంలో గాలి వల్ల అవి మరింత కలుషితం అవుతుంటాయని, కొన్ని నియమాలను తప్పనిసరిగా పాటించాలని విష్ణున్‌రావు సూచించారు. రోజువారీ వ్యాయామం ఇతరత్రా జాగ్రత్తల వల్ల వ్యాధులను అదుపులో ఉంచవచ్చని, సమాచారం కోసం ఎప్పుడైనా తనను నారాయణగూడలోని శ్వాస ఆస్పత్రిలో సంప్రదించవచ్చని ఆయన సూచించారు.



విష్ణున్‌రావు

దాసరి శిరీష, శేషుబాబు జ్ఞాపికల ప్రదానం

పంజాగుట్ట, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): రచయిత దాసరి శిరీష, తోట శేషుబాబు దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వైష్ణవి శ్రీ రాసిన రెండు ప్రపంచాల మధ్య, దొంతం చరణ్ రాసిన ఉదయించే ఊపిరి యుద్ధకాలపు కవితలు సంకలనాల ఆవిష్కరణ, దాసరి శిరీష, తోట శేషుబాబు జ్ఞాపికల బహూకరణ కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ అధికారులుగా కొనసాగిన దాసరి శిరీష, తోట శేషుబాబు దంపతుల పేరున ప్రతీ సంవత్సరం వారికి ఇష్టమైన రంగంలోని వారికి జ్ఞాపికలను అందజేస్తున్నామని కూతురు అపర్ణ తోట తెలిపారు. తన తండ్రికి సంగీతం అంటే మక్కువ అని, తల్లికి కవిత్వం అంటే ఇష్టం అన్నారు. కడ్డీ తంత్రి కళాకారుడు దురిసేటి రామయ్యను తోట శేషుబాబు పేరున జ్ఞాపికతోనూ, కవయిత్రి వైష్ణవిశ్రీని, రచయిత దొంతం చరణ్‌ను దాసరి శిరీష పేరున జ్ఞాపికతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శేషుబాబు సోదరుడు రామకృష్ణ తోట, ఆయన సతీమణి కనక దుర్గ, దాసరి అమరేంద్ర, శైలేంద్ర, తాఫీ, ప్రచురణకర్త ఛాయా మోహన్‌బాబు, రచయితలు వి.సత్యనారాయణ, శాతవాహన, కుప్పిలి పద్మ, శ్రీరామ్, శ్రీనివాస్ గౌడ్, దాసరి రంగ, కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



కడ్డీ తంత్రి కళాకారుడు దురిసేటి రామయ్యకు తోట శేషుబాబు జ్ఞాపికను అందజేస్తున్న నిర్వాహకులు



వైష్ణవిశ్రీ రాసిన రెండు ప్రపంచాల మధ్య, దొంతం చరణ్ రాసిన ఉదయించే ఊపిరి యుద్ధకాలపు కవితలు పుస్తకాలను ఆవిష్కరిస్తున్న దాసరి అమరేంద్ర, రామకృష్ణ తోట, అపర్ణ తోట, తదితరులు

మట్టి గణేశ్ విగ్రహాల తయారీ పోటీ

సనత్‌నగర్, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, మోడల్‌కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు మట్టి గణపతి విగ్రహాల తయారీ పోటీని ఆదివారం నిర్వహించారు. 50 మంది విద్యార్థులు మట్టితో గణపతిని చేశారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సీనియర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.నాగేశ్వరరావు బహుమతులను అందజేశారు. మోడల్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జూట్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు.కార్యక్రమంలో మోడల్‌కాలనీ రెసిడెంట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బుచ్చిబాబు, ఉపాధ్యక్షులు హారిక, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక కుంకుమార్చన

బంజారాహిల్స్, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిగూడ విజయ దుర్గా ఆలయంలో శ్రావణమాసం చివరి ఆదివారం పూజలు ఘనంగా జరిగాయి. ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం జరిగిన సామూహిక కుంకుమార్చనలో మహిళలు భారీగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షురాలు గొంటి లక్ష్మీయాదవ్, ఆలయ అర్చకుడు సురభి రఘుచరణ్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.



సామూహిక కుంకుమార్చనలో మహిళలు



అవార్డులు అందుకున్న వారితో సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ, రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళీ తదితరులు

నిజాయితీ అధికారులకు సత్కారం

బేగంపేట, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగుల ఎంపికలో రాజకీయ పైరవీలకు తావులేకుండా పారదర్శకంగా జరగాలని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం బేగంపేటలోని హరితప్లాజాలో యూత్ ఫర్ యాంటి కరప్షన్ సంస్థ ఆధ్వర్యంలో 16 మంది నిజాయితీ అధికారులను సత్కరించి అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమానికి లక్ష్మీనారాయణతో పాటు రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాయితీ అధికారుల సంఖ్య పెరగాలన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్, చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్ శివకుమార్, సంస్థ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

మాదాపూర్, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం శిల్పారామంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను అలరించాయి. శ్రీవిద్య కళాశ్రమ బెంగళూరు నాట్యగురువు విదుషిస్వాతిగౌడ, విదుషి స్నేహగౌడ శిష్యబృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి, రంభశాంభవి, నారాయణ, ఆనందనర్తన తదితర అంశాలపై చక్కటి ప్రదర్శనతో ఆకట్టుకున్నారు.



కళాకారుల నృత్యప్రదర్శన

ముగిసిన హరికథా త్రిరాత్ర మహోత్సవాలు

పంజాగుట్ట, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): శ్రీ ఆదిభట్ల శ్రీకళా పీఠం ఆధ్వర్యంలో ఆదిభట్ల నారాయణదాసు 160వ జయంతి, శ్రీ ఆదిభట్ల శ్రీకళా పీఠం 13వ వార్షికోత్సవం సందర్భంగా పంజాగుట్టలో మూడు రోజులుగా జరుగుతున్న హరికథా త్రిరాత్ర మహోత్సవాలు ఆదివారం ముగిశాయి. ప్రముఖ హరికథా భాగవతారిణి విన్నకోట రామకుమారిని హరికథా సుధానిధి బిరుదుతోనూ, కేవీ బ్రహ్మానందంను నాద సుధాకర బిరుదుతో సన్మానించారు. విన్నకోట రామకుమారి చేసిన సీతా కల్యాణం హరికథా గానం ఆకట్టుకుంది. హరికథకు పూర్వ వైభవం తెచ్చేందుకు ప్రముఖ సినీనటి, శ్రీ ఆదిభట్ల శ్రీకళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షురాలు కరాటే కళ్యాణి చేస్తున్న కృషిని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త రాధా మనోహర్ స్వామి, సినీ దర్శకులు బుర్ర సాయిమాధవ్, తదితరులు పాల్గొన్నారు.



విన్నకోట రామకుమారి దంపతులను సన్మానిస్తున్న నిర్వాహకులు

రుషి జోడీకి రన్నరప్ టైటిల్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి): రాజా నరసింహారావు స్మారక ఐటీఎఫ్ వరల్డ్ జూనియర్స్ టూర్ అండర్-18 బాలుర డబుల్స్‌లో హైదరాబాద్ ప్లేయర్ వెంకట్ రుషి జోడీ రన్నరప్‌గా నిలిచింది. ఈనెల 26 నుంచి భువనగిరిలోని న్యూ డైమెన్షన్స్ టెన్నిస్ అకాడమీలో జరుగుతున్న ఈ పోటీలు ఆదివారం ముగిశాయి. బాలుర డబుల్స్ ఫైనల్లో వెంకట్ రుషి-మహాలింగం జోడీ 6-7, 2-6తో వరుణ్ వర్మ-సెహాజ్ సింగ్ ద్వయం చేతిలో ఓటమి పాలైంది. బాలికల సింగిల్స్‌లో స్నిగ్ధా, డబుల్స్‌లో దియా రమేష్-సోహిని సంజయ్ జోడీ, బాలుర సింగిల్స్‌లో శంకర్ విజేతలుగా నిలిచారు.



జ్ఞాపికలతో టెన్నిస్ ప్లేయర్లు

ఫిలింనగర్‌లో అగ్నిప్రమాదం

బంజారాహిల్స్, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): ఫిలింనగర్‌లో స్వల్ప అగ్నిప్రమాదం జరిగింది. సైట్-2లోని రోడ్డునంబర్.2 డీవీఎస్ గ్రాండ్ అపార్ట్‌మెంట్ ఒకటో అంతస్తులోని ఫ్లాట్ బెడ్‌రూమ్ నుంచి ఆదివారం తెల్లవారుజామున మంటలు, పొగ రావడాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అప్పటికే బెడ్‌రూమ్ పూర్తిగా కాలిపోయింది. మంటలు వస్తున్న సమయంలో నివాసితుడు రామకృష్ణ కుటుంబసభ్యులు మరో గదిలో నిద్రిస్తుండడంతో పెనుప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఇంట్లోని ఏసీలు, ఫర్నిచర్‌తో పాటు విలువైన వస్తువులు దగ్ధమైనట్లు రామకృష్ణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

క్రేన్ ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి

సనత్‌నగర్, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి ఎర్రగడ్డ మెట్రోస్టేషన్ సమీపంలో ఆదివారం రోడ్డు దాటుతున్న గుర్తు తెలియని మహిళను క్రేన్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందింది. పోలీసులు క్రేన్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.



గుర్తు తెలియని మృతదేహం

ఇద్దరు కానిస్టేబుళ్లు లంచం తీసుకున్నారని ఫిర్యాదు

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): ఇద్దరు కానిస్టేబుళ్లు అకారణంగా కొట్టడమే కాకుండా లంచం తీసుకున్నారని ఓ వ్యక్తి మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీనగర్‌కాలనీకి చెందిన జువ్వల రాజు వ్యాపారం చేస్తుంటాడు. జూన్ 14వ తేదీన తన స్నేహితులు తేజ, ద్వాకర్‌రెడ్డితో కలిసి మోతీనగర్‌లోని మరో స్నేహితుడి పుట్టినరోజు వేడుకలకు వెళ్లారు. అక్కడ ద్వాకర్‌రెడ్డి, రాజు మద్యం తాగారు. అనంతరం కారులో జవహర్ నగర్ వచ్చారు. తాగునీటి కోసం దుకాణం వద్ద కారు ఆపారు. ఆ సమయంలో పోలీసుల కారు అక్కడ ఆగింది. ఓ కానిస్టేబుల్ దిగి కారులో ఉన్న వారిని కిందకు దిగమని చెప్పాడు. రాజు దిగి విషయం అడగ్గా 'కారులో మద్యం తాగకూడదు. కేసు పెడతా' అని బెదిరించాడు. మద్యం తాగడం లేదని చెబుతున్నా వినకుండా తీవ్ర పదజాలంతో తిడుతూ కొట్టాడు. రాజు కింద పడిపోయినా వదలకుండా కాలుతో కడుపులో తన్నాడు. దీంతో రాజుకు గాయాలయ్యాయి. స్థానికంగా ఉన్న వారు రాజును ఆస్పత్రికి తరలించారు. మరో కానిస్టేబుల్ దిగి మిగతా వారిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. అక్కడకు వెళ్లిన తర్వాత కేసు లేకుండా ఉండాలంటే వెయ్యి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితులు డబ్బులు ఇవ్వగానే వదిలేశారు. అక్కడ నుంచి వారు రాజు ఉన్న ఆస్పత్రికి వెళ్లి పరామర్శించి జరిగిన విషయం చెప్పారు. కాగా పోలీసులపై కేసు పెడితే తీసుకోరని అనుమానంతో కేసు పెట్టలేదు. ఇటీవల స్పా సెంటర్‌లో లంచాలు తీసుకున్న ముగ్గురు కానిస్టేబుళ్లను కమిషనర్ సస్పెండ్ చేసిన విషయం తెలుసుకున్న రాజు శనివారం సాయంత్రం మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తనను అకారణంగా కొట్టి తన స్నేహితుల వద్ద లంచం తీసుకున్న కానిస్టేబుల్ రామకృష్ణ, నవీన్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువతులతో అసభ్య ప్రవర్తన.. దాడి

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): సినిమా చూసి వస్తున్న యువతులతో అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా వారిపై దాడి చేసిన వారిపై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సనత్‌నగర్ ప్రాంతానికి చెందిన రీనాజాన్ ఆదివారం తన స్నేహితులతో కలిసి పంజాగుట్టలో సినిమా చూసి ఇంటికి తిరిగి వస్తున్నారు. అమీర్‌పేట మైత్రివనం వద్దకు రాగానే వెనక నుంచి ముగ్గురు యువకులు అసభ్యంగా కామెంట్‌లు చేస్తూ వారిపై నీటిని చల్లుతూ వెళ్లారు. దీంతో వారి దుస్తులు పూర్తిగా తడిసిపోయాయి. దీంతో జాన్ వారిపై కోపంగా కేకలు వేసింది. యువకులు తిరిగి వారి వద్దకు వచ్చి జాన్‌తో పాటు ఆమె స్నేహితురాలిపై దాడి చేశారు. దీంతో ఇరువురు యువతులు గాయపడ్డారు. ఇది గమనించిన స్థానికులు అక్కడకు చేరుకోగా ముగ్గురు యువకులు పారిపోయారు. బాధితులు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



విద్యార్థులకు స్కాలర్‌షిప్ చెక్కులను అందజేస్తున్న ఎంపీ ఈటల రాజేందర్, కార్పొరేటర్ దీపిక, సేవా సంస్థల ప్రతినిధులు

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

● ఎంపీ ఈటల రాజేందర్

మారేడుపల్లి, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛంద సంస్థలు చేపడుతున్న కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో మేలు కలిగిస్తాయని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం మారేడుపల్లి జీహెచ్ఎంసీ మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్‌లో జేసీఐ సికింద్రాబాద్, సికింద్రాబాద్ జూనియర్ చాంబర్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్, మల్కాజిగిరి నియోజకవర్గాల పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న వంద మంది నిరుపేద విద్యార్థులకు 3000 రూపాయల చొప్పున స్కాలర్ షిప్ చెక్కులను ఎంపీ ఈటల రాజేందర్, డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక ఆ సంస్థ ప్రతినిధులతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ జేసీఐ అధ్యక్షులు సుదనవ మరిపల్లి, ఎస్‌జేసీ చైర్మన్ బి.నాగ శ్రీధర్, జేసీఐ ప్రతినిధులు హరి, శ్రీయ, సావన్, వెంకటేష్, ఎం.నవీన్ భాస్కర్ గుప్తా, జేసీఐ, ఎస్‌జేసీ సభ్యులు పాల్గొన్నారు.



సెకండ్ లక్ష్మీనగర్‌లో ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న రామకృష్ణ

తాగునీటి సరఫరా పెంచాలి: రామకృష్ణ

మారేడుపల్లి, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్ ప్రజలకు తాగునీటి సరఫరాను పెంచాలని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ బోర్డు మెంబర్ జె.రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం బీజేపీ బస్తీబాట కార్యక్రమంలో భాగంగా ఐదో వార్డులోని సెకెండ్ లక్ష్మీనగర్‌లో పర్యటించారు. స్థానికులతో కలిసి తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లక్ష్మీనగర్‌లో 3 కల్వర్టులు, సీసీ రోడ్ ప్యాచ్‌వర్క్ పనులు, వాటర్ డ్రైయిన్ విస్తరణ, బోర్‌వెల్ పైపులైన్‌లు వేయాలని స్థానికులు రామకృష్ణ దృష్టికి తీసుకువచ్చారు. తాగునీటి సరఫరాను పెంచాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం సరైన మోతాదులో కంటోన్మెంట్‌కు మంచి నీటిని సరఫరా చేయడం లేదని, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి తాగునీటి సరఫరా పెంచేందుకు కృషి చేస్తానన్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని స్థానికులకు ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సతీష్, విజయ్, బాబన్న స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మండల కార్యాలయంలో హెల్ప్‌డెస్క్

తిరుమలగిరి, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): రెండు రోజుల పాటు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పౌరుల కోసం మండల కార్యాలయంలో సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తహసీల్దార్ అశోక్ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లల్లోకి నీళ్లు వచ్చినా, పాత భవనాలు కూలిపోయిన, చెట్లు కూలినా ఎలాంటి ప్రాణ నష్టం జరిగిన సహాయ కేంద్రానికి సమాచారం అందించాలని పౌరులకు సూచించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యే ప్రమాదం ఉంది. సహాయ కేంద్రానికి సమాచారం అందిస్తే వారిని పునరావాస కేంద్రానికి తరలిస్తామని ఆయన సూచించారు. సహాయ కేంద్రం రాత్రి 8 నుంచి ఉదయం 8 గంటల వరకు పనిచేస్తుందని తెలిపారు. పరమేష్ 9849111685, బాల 9553025746 వీరు అందుబాటులో ఉంటారని తెలిపారు.

యువకుడి అదృశ్యం



సంతోష్

బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): తల్లితో గొడవపడి మనస్తాపానికి గురైన ఓ యువకుడు ఇంటి నుంచి బయటకు వెళ్లి అదృశ్యమైన సంఘటన బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం... తాడ్‌బండ్‌కు చెందిన ముదావత్ సంతోష్(27) నాలుగు సంవత్సరాలుగా ఓ స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ సంస్థలో పని చేస్తున్నాడు. సంతోష్ పనిచేయగా వచ్చిన డబ్బులను ఇంటిలో ఇవ్వకుండా ట్రేడింగ్‌లో పెట్టుబడులు పెడుతూ నష్టపోయేవాడు. ఈ క్రమంలోనే అతను తెలిసినవారి వద్ద డబ్బులు అప్పుగా తీసుకున్నాడు. గత నెల 30న డబ్బులు ఇతరుల వద్ద అప్పుగా తీసుకోవద్దని, ఉద్యోగాన్ని మానివేయాలని తల్లి తిరుపతమ్మ సంతోష్‌ను మందలించింది. దీంతో తల్లితో గొడవపడి అతను సెల్‌ఫోన్ నేలకు కొట్టి ఇంటిలో నుంచి వెళ్లిపోయి తిరిగిరాలేదు. తిరుపతమ్మ ఫిర్యాదు మేరకు ఆదివారం కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని మృతదేహం స్వాధీనం



బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహన్ని బోయిన్‌పల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం ఓల్డ్ బోయిన్‌పల్లి ఆర్ఆర్‌నగర్ కాలనీ రోడ్డు నంబర్ 4లో అసంపూర్తిగా ఉన్న ఓ భవనం వద్ద గుర్తు తెలియని వ్యక్తి(50) మృతిచెంది ఉన్నాడని ఆదివారం పోలీసులకు సమాచారం అందింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహన్ని పరిశీలించగా ఎలాంటి ఆధారాలు లభించలేదు. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైల్వే స్టేషన్ బుకింగ్ కౌంటర్ వద్ద మహిళ మృతదేహం...



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): రైల్వే స్టేషన్ బుకింగ్ కౌంటర్ వద్ద గుర్తుతెలియని మహిళ మృతదేహన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం... సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ 10 నంబరు ప్లాట్ ఫాం బుకింగ్ కౌంటర్ వద్ద గుర్తుతెలియని 45 ఏళ్ల మహిళ మృతిచెందని సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహన్ని మార్చురీకి తరలించారు. ప్రయాణికురాలు అనారోగ్యంతో చనిపోయినట్లు రైల్వే పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మహిళ ఆచూకీ తెలిస్తే సికింద్రాబాద్ రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వాలని రైల్వే పోలీసులు కోరారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): ఓ గుర్తు తెలియని వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టిన ఘటనలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం... డెయిరీ ఫారం రోడ్డులోని సెయింట్ యాండ్రూస్ స్కూల్‌కు వెళ్లే దారిలో నడుచుకుంటూ వెళ్తున్న ఓ గుర్తుతెలియని వ్యక్తి(45)ని అతని వెనకాల నుంచి వేగంగా దూసుకువచ్చిన గుర్తు తెలియని ద్విచక్రవాహనం ఢీ కొట్టిందని శుక్రవారం అర్ధరాత్రి సమయంలో పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని తలకు తీవ్ర గాయాలైన సదరు వ్యక్తిని చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి ఆదివారం మృతి చెందినట్లు ఆస్పత్రి వైద్యులు వెల్లడించారు. మృతుని వివరాలు ఇంకా తెలియరాలేదని ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



అడ్డగుట్ట చౌరస్తాలో ఆటో, కారుపై కూలిన చెట్టు



మెట్టుగూడ పై జంక్షన్‌లో కూలిన భారీ వృక్షం



నాలా వద్ద చెత్తను పరిశీలిస్తున్న మేకల సారంగపాణి తదితరులు

లష్కర్‌లో భారీ వర్షం

● పలు ప్రాంతాలు జలమయం

● నేలకొరిగిన వృక్షాలు

● విద్యుత్ సరఫరాకు అంతరాయం

సికింద్రాబాద్, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): శనివారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షానికి లష్కర్‌లోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో మోకాలిలోతు నీరుచేరి గంటల తరబడి నిలిచిపోవడంతో ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. సికింద్రాబాద్, సనత్‌నగర్ నియోజకవర్గాల్లోని కాలనీలు, బస్తీల్లో జీహెచ్ఎంసీ బృందాలు రంగంలోకి దిగి సహాయ చర్యలు చేపట్టాయి. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని కాలనీలు, బస్తీల్లో కంటోన్మెంట్ అధికారులు, సిబ్బంది వర్షపునీటిని తొలగించే పనులు చేపట్టారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రసూల్‌పురాలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేశ్ ఆదివారం పర్యటించారు. స్థానికులను కలిసి సమస్యలను తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని సమీక్షించాలని అధికారులను ఆదేశించారు.

మెట్టుగూడలో కూలిన భారీ వృక్షాలు

చిలకలగూడ సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): ఎడతెరిపి లేని వర్షాలకి మెట్టుగూడలో ఆదివారం రెండు భారీ వృక్షాలు నేల కూలాయి. ఒక చెట్టు విద్యుత్ తీగలపై పడటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. జీహెచ్ఎంసీ, డీఆర్ఎఫ్ బృందాలు చెట్ల కొమ్మలు తొలగించి విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టారు.

మెట్టుగూడలోని లోతట్టు ప్రాంతాలను బీజేపీ మహాకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి కార్యకర్తలతో కలిసి పర్యటించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకువెళతానని భరోసా కల్పించారు.

ట్రాఫిక్‌కు అంతరాయం

అడ్డగుట్ట, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): అడ్డగుట్ట చౌరస్తాలో ఆదివారం మధ్యాహ్నం సమయంలో మారేడుపల్లి నుంచి అడ్డగుట్ట వైపు వస్తున్న ఆటో, కారుపై భారీ వృక్షం కూలడంతో కారు, ఆటో ధ్వంసమయ్యాయి. ప్రమాదంపై వెంటనే సమాచారం అందుకున్న తుకారాగేట్ పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శంకర్ నాయక్ అప్రమత్తమై మారేడుపల్లి ట్రాఫిక్ పోలీసులకు వెంటనే సమాచారం అందించి డీఆర్ఎఫ్ బృందానికి సమాచారం ఇచ్చాడు. అరగంటలోనే కారు, ఆటోపై పడిపోయిన చెట్టును డీఆర్ఎఫ్ బృందం యంత్రాలతో చెట్టు కొమ్మలను కట్ చేసి ట్రాఫిక్‌ను నియంత్రించారు. తుకారాంగేట్ సాయినగర్‌లో పార్కు చేసిన బైకుపై భారీ చెట్టు కూలిపోయి రోడ్డుకు అడ్డంగా పడిపోయింది.

● మారేడుపల్లి పరిధిలో తుకారాంగేట్, అడ్డగుట్ట, మహేంద్రాహిల్స్, ఈస్ట్‌మారేడుపల్లి పరిసర ప్రాంతాల్లో దాదాపు 13 చోట్ల చిన్న చితకు చెట్లు రోడ్డుపై కూలిపోవంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. షేనాయ్ నర్సింగ్, గీతా నర్సింగ్ హోం, తుకారాంగేట్ ప్రాంతాల్లో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఆదివారం సాయంత్రం తుకారాంగేట్ పోలీసులు, డీఆర్ఎఫ్ బృందాలు సమస్యను వెంటనే పరిష్కరించారు.

లోతట్టు ప్రాంతాలు జలమయం

బౌద్ధనగర్, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): భారీవర్షాలతో సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్లో పలు ప్రాంతాలు జలమయ్యాయి. మహ్మద్‌గూడ, షాబాద్‌గూడ, మహ్మద్‌గూడ ప్రధాన రహదారి వద్ద, వారాసిగూడ పోచమ్మ దేవాలయం వీధితో పాటు తదితర ప్రాంతాల్లో వర్షపునీరు చెరువులను తలపిస్తున్నాయి. సీతాఫల్‌మండి, బౌద్ధనగర్‌లో చెట్లు పడిపోవటంతో ఆ ప్రాంతాన్ని కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ అధికారులతో కలిసి పర్యటించారు. పడిన చెట్లును తొలగించే సహాయ చర్యలు చేపట్టారు. బౌద్ధనగర్ ఆర్ట్స్ కాలేజీ అండర్ పాస్ రోడ్డులో వర్షపునీరు నిలిచిపోవటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఆయా ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్ పొంగి మురికి నీరు రోడ్లపై పారుతుండతంతో పాదచారులు, వాహనాదారులు అవస్థలు పడ్డారు.



మారేడుపల్లి నెహ్రూనగర్ కాలనీలో రోడ్డుకు అడ్డంగా కూలిన చెట్టు



రసూల్‌పురాలో పర్యటించిన ఎమ్మెల్యే శ్రీగణేష్



బోయిన్‌పల్లిలోని జయనగర్‌కాలనీలో కూలిన భారీ వృక్షం, వంగిన విద్యుత్ స్తంభం



మహ్మద్‌గూడ ప్రధాన రహదారిపై చెరువును తలపిస్తున్న వర్షపునీరు



తుకారాంగేట్ సాయినగర్‌లో చెట్టు కూలడంతో ధ్వంసమైన బైకు



బౌద్ధనగర్ ఆర్ట్స్‌కాలేజీ అండర్‌పాస్‌లో నిలిచిన వర్షపునీరు



సీతాఫల్‌మండిలో కూలిన చెట్టును పరిశీలిస్తున్న కార్పొరేటర్ సామల హేమ



బౌద్ధనగర్‌లో చెట్టు పడిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ కంది శైలజ తదితరులు



అవార్డులు అందుకున్న వారితో సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ, రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళీ తదితరులు

ఉద్యోగుల ఎంపిక పారదర్శకంగా జరగాలి

● సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ

బేగంపేట, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగుల ఎంపికలో రాజకీయ పైరవీలకు తావులేకుండా పారదర్శకంగా జరగాలని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం బేగంపేటలోని హరిత ప్లాజాలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ఆధ్వర్యంలో 16 మంది నిజాయితీ అధికారులను సత్కరించి అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమానికి లక్ష్మీనారాయణతో పాటు రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాయితీ అధికారుల సంఖ్య పెరగాలన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్, చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్ శివకుమార్, సంస్థ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్

గణేశ్ ఉత్సవాల్లో పాశ్చాత్య సంస్కృతి ఉండొద్దు

● ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్

ముషీరాబాద్, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): హిందువులంతా సంఘటితంగా గణేశ్ ఉత్సవాలను జరుపుకోవాలని ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్ అన్నారు. ఆదివారం ముషీరాబాద్‌లోని హెరిటేజ్ హాల్‌లో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ముషీరాబాద్ నియోజకవర్గం ఆధ్వర్యంలో మండపాల నిర్వాహకులు సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఉత్సవాలలో పాశ్చాత్య సంస్కృతి లేకుండా భజనలు, ఆధ్యాత్మిక భావనతో నిర్వహించి హిందూ సమాజ శక్తిని చాటి చెప్పాలన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులు లేకుండా చేయడమే లక్ష్యంగా ఒక వర్గం పనిచేస్తుందని విమర్శించారు. సమావేశంలో ఉత్స వ సమితి ప్రధాన కార్యదర్శి ఆర్. శశిధర్, ముషీరాబాద్ కన్వీనర్ ఎ. వినయ్‌కుమార్, సెంట్రల్ కమిటీ సభ్యుడు నాయిని బుచ్చిరెడ్డి, ఆలె భాస్కర్‌రాజు, బీజేపీ ముషీరాబాద్ కన్వీనర్ రమేష్‌రాం పాల్గొన్నారు.

కష్టపడి చదివితే మంచి భవిష్యత్

● ప్రొఫెసర్ సీహెచ్ గోపాల్‌రెడ్డి

రాంనగర్, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని మహాత్మాగాంధీ యూనివర్సిటీ మాజీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ సీహెచ్ గోపాల్‌రెడ్డి అన్నారు. సుందరయ్యవిజ్ఞానకేంద్రంలో అవంతి డిగ్రీ, పీజీ కళాశాలల ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం శనివారం రాత్రి జరిగింది. గోపాల్‌రెడ్డి విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందజేసి మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో తట్టుకోవడానికి నిరంతరం అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిభ ఎవరి సొత్తు కాదని, కష్టపడి చదివిన విద్యార్థులకు భవిష్యత్ ఉంటుందన్నారు. పోటీ పరీక్షల్లో స్కిల్స్‌ను సంపాదించాలంటే నిత్యం న్యూస్ పేపర్స్ చదవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం విద్యార్థుల నైపుణ్యాన్ని ప్రోత్సహిస్తుందని, అందులో భాగంగానే ఇంటర్, డిగ్రీ స్థాయిలోనే సాంకేతిక విద్యతో పాటు ఒకేషనల్ కోర్సును ప్రవేశపెడుతుందన్నారు. కార్యక్రమంలో ఓయూ అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ ఎ. కృష్ణంరాజు, ప్రముఖ పర్యావరణవేత్త ఠాకూర్ రేష్మాసింగ్, అవంతి విద్యాసంస్థల జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎం. ప్రియాంక, అధ్యక్షులు ఎం.జ్ఞానేశ్వరి, మేనేజింగ్ డైరెక్టర్ శ్రావణ్‌కుమార్, వైస్‌ప్రెసిడెంట్ ఎం.వి.ఎస్.ఎ.నందీష్, హెచ్‌ఆర్ డైరెక్టర్ డాక్టర్ వై.జయప్రద, డాక్టర్ డి.వెంకట్‌రావు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వీరసోమయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రొఫెసర్ సీహెచ్ గోపాల్‌రెడ్డి

ఇద్దరు కానిస్టేబుళ్లు లంచం తీసుకున్నారని ఫిర్యాదు

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): ఇద్దరు కానిస్టేబుళ్లు అకారణంగా కొట్టడమే కాకుండా లంచం తీసుకున్నారని ఓ వ్యక్తి మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీనగర్‌కాలనీకి చెందిన జువ్వల రాజు వ్యాపారం చేస్తుంటాడు. జూన్ 14వ తేదీన తన స్నేహితులు తేజ, ద్వాకర్‌రెడ్డితో కలిసి మోతీనగర్‌లోని మరో స్నేహితుడి పుట్టినరోజు వేడుకలకు వెళ్లారు. అక్కడ ద్వాకర్‌రెడ్డి, రాజు మద్యం తాగారు. అనంతరం కారులో జవహర్‌నగర్ వచ్చారు. తాగునీటి కోసం దుకాణం వద్ద కారు ఆపారు. ఆ సమయంలో పోలీసుల కారు అక్కడ ఆగింది. ఓ కానిస్టేబుల్ దిగి కారులో ఉన్న వారిని కిందకు దిగమని చెప్పాడు. రాజు దిగి విషయం అడగ్గా 'కారులో మద్యం తాగకూడదు. కేసు పెడతా' అని బెదిరించాడు. మద్యం తాగడం లేదని చెబుతున్నా వినకుండా తీవ్ర పదజాలంతో తిడుతూ కొట్టాడు. రాజు కింద పడిపోయినా వదలకుండా కాలుతో కడుపులో తన్నాడు. దీంతో రాజుకు గాయాలయ్యాయి. స్థానికంగా ఉన్న వారు రాజును ఆస్పత్రికి తరలించారు. మరో కానిస్టేబుల్ దిగి మిగతా వారిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. అక్కడకు వెళ్లిన తర్వాత కేసు లేకుండా ఉండాలంటే వెయ్యి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితులు డబ్బులు ఇవ్వగానే వదిలేశారు. అక్కడ నుంచి వారు రాజు ఉన్న ఆస్పత్రికి వెళ్లి పరామర్శించి జరిగిన విషయం చెప్పారు. కాగా పోలీసులపై కేసు పెడితే తీసుకోరని అనుమానంతో కేసు పెట్టలేదు. ఇటీవల స్పా సెంటర్‌లో లంచాలు తీసుకున్న ముగ్గురు కానిస్టేబుళ్లను కమిషనర్ సస్పెండ్ చేసిన విషయం తెలుసుకున్న రాజు శనివారం సాయంత్రం మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తనను అకారణంగా కొట్టి తన స్నేహితుల వద్ద లంచం తీసుకున్న కానిస్టేబుల్ రామకృష్ణ, నవీన్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువతులతో అసభ్య ప్రవర్తన.. దాడి

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): సినిమా చూసి వస్తున్న యువతులతో అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా వారిపై దాడి చేసిన వారిపై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సనత్‌నగర్ ప్రాంతానికి చెందిన రీనాజాన్ ఆదివారం తన స్నేహితులతో కలిసి పంజాగుట్టలో సినిమా చూసి ఇంటికి తిరిగి వస్తున్నారు. అమీర్‌పేట మైత్రివనం వద్దకు రాగానే వెనక నుంచి ముగ్గురు యువకులు అసభ్యంగా కామెంట్‌లు చేస్తూ వారిపై నీటిని చల్లుతూ వెళ్లారు. దీంతో వారి దుస్తులు పూర్తిగా తడిసిపోయాయి. దీంతో జాన్ వారిపై కోపంగా కేకలు వేసింది. యువకులు తిరిగి వారి వద్దకు వచ్చి జాన్‌తో పాటు ఆమె స్నేహితురాలిపై దాడి చేశారు. దీంతో ఇరువురు యువతులు గాయపడ్డారు. ఇది గమనించిన స్థానికులు అక్కడకు చేరుకోగా ముగ్గురు యువకులు పారిపోయారు. బాధితులు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మట్టి గణేశ్ విగ్రహాల తయారీ పోటీ

సనత్‌నగర్, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, మోడల్‌కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు మట్టి గణపతి విగ్రహాల తయారీ పోటీని ఆదివారం నిర్వహించారు. 50 మంది విద్యార్థులు మట్టితో గణపతిని చేశారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సీనియర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.నాగేశ్వరరావు బహుమతులను అందజేశారు. మోడల్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జూట్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మోడల్‌కాలనీ రెసిడెంట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బుచ్చిబాబు, ఉపాధ్యక్షులు హారిక, సత్యనారాయణ పాల్గొన్నారు.



గొడుగులు పంచుతున్న డాక్టర్ కోట నీలిమ

అవసరమైతేనే బయటకు రండి

● టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ

రాంగోపాల్‌పేట్, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): వర్షాలు అధికంగా ఉన్నందున ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సనత్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ డాక్టర్ కోట నీలిమ అన్నారు. ఆదివారం రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో ఆమె పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహాకాళి దేవాలయం వెనుక ఉన్న అషూర్ ఖానా బస్తీలో 50 కుటుంబాలకు గొడుగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సనత్‌నగర్ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షులు త్రికాల మనోజ్‌కుమార్ ముదిరాజ్, నాయకులు హేమంత్ సింగ్ ఠాకూర్, భాస్కర్, నుమాన్ ఖాన్, నాగరాజ్, చందు, చక్రం, విన్ను, బస్తీవాసులు పాల్గొన్నారు.

నేటి నుంచి బీజేపీ సభ్యత్వ నమోదు

బౌద్ధనగర్, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నియోజకవర్గంలో సోమవారం నుంచి బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.రవిప్రసాద్‌గౌడ్ తెలిపారు. ఆదివారం ఆయన వారాసిగూడలో మాట్లాడుతూ సోమవారం సాయంత్రం నుంచి 8800002024 ఫోన్‌కు మిస్‌కాల్ చేస్తే సభ్యత్వం ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఐదు డివిజన్లలో యాభైవేల పైగా సభ్యులను చేర్పించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాత బీజేపీ సభ్యులు కూడా సభ్యత్వం తీసుకోవాలని కోరారు.

గాలి కాలుష్యంతో శ్వాస వ్యాధుల విజృంభణ

● వైద్య నిపుణుడు వీరపనేని విష్ణున్‌రావు



హిమాయత్‌నగర్, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): ఓ వైపు గాలి కాలుష్యం, మరోవైపు రసాయనాలతో ఉత్పత్తి చేసిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఉబ్బాసం, శ్వాసకోశవ్యాధులు విజృంభిస్తున్నాయని, పర్యావరణాన్ని పరిరక్షించుకోకపోతే మానవ మనుగడే ప్రమాదంలో పడుతుందని ప్రముఖ వైద్య నిపుణుడు, శ్వాస హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ వీరపనేని విష్ణున్‌రావు పేర్కొన్నారు. శ్వాస సంబంధమైన వ్యాధులపై ఆయన కొన్ని దశాబ్దాలుగా పరిశోధనలు చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, ఊపిరితిత్తులు, సైనస్, ఉబ్బాసం వ్యాధులపై కూడా పరిశోధన సంస్థలు ఇచ్చే నివేదికలను కూడా అధ్యయనం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు కొన్ని సూచనలు చేశారు. నగరంలో నివసించేవారికి వాహన, పరిశ్రమల వల్ల వెలువడే కాలుష్యం గాలి ద్వారా ఊపిరితిత్తులకు ప్రవేశిస్తుందన్నారు. వర్షం నీటి తడివల్ల నేల, చెట్లు, భవనాలు, చెత్తాచెదారం ఒకవిధమైన బ్యాక్టీరియాను కలిగి ఉంటాయని, గాలి కలుషితం ఎక్కువగా ఉంటుందని అన్నారు. వాతావరణం చల్లగా ఉందని రసాయనాలతో కూడిన పదార్థాలను ఫ్రై చేసి తీసుకోవడం ఎక్కువగా ఉంటుందని, అలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. హోటళ్లు, ఆరుబయట రోడ్ల పక్కన విక్రయించే ఆహార పదార్థాలు సాధారణంగానే తినకూడదని, వర్షాకాలంలో గాలి వల్ల అవి మరింత కలుషితం అవుతుంటాయని, కొన్ని నియమాలను తప్పనిసరిగా పాటించాలని విష్ణున్‌రావు సూచించారు. రోజువారీ వ్యాయామం ఇతరత్రా జాగ్రత్తల వల్ల వ్యాధులను అదుపులో ఉంచవచ్చని, సమాచారం కోసం ఎప్పుడైనా తనను నారాయణగూడలోని శ్వాస హాస్పిటల్‌లో సంప్రదించవచ్చని ఆయన సూచించారు.

4న ప్రొఫెసర్ కోదండరాంకు ఆత్మీయ పౌరసన్మానం

చిక్కడపల్లి, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంకు ఈనెల 4న ఆత్మీయ పౌర సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని టీజేఎస్ గ్రేట్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం. నరసయ్య తెలిపారు. ఆదివారం గాంధీనగర్ డివిజన్‌లో కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. లోయర్ ట్యాంక్‌బండ్ కట్టమైసమ్మ దేవాలయం నుంచి ఇందిరాపార్కు, బీమా మైదాన్, అశోక్‌నగర్, గాంధీనగర్, ఆర్టీసీ క్రాస్‌రోడ్ మీదుగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో టీజేఎస్ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి రామచందర్, బీసీ సెల్ అధ్యక్షుడు జశ్వంత్‌కుమార్ పాల్గొన్నారు.